# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01  సంచిక : 79  గుంటూరు, శనివారం 29- 11 - 2025  పేజిలు : 4  వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349





క్రైమ్ కౌంటర్ న్యూస్..

## ఎక్కడ చుసిన ప్రెస్.... ప్రెస్..... ప్రెస్....

### సెల్ ఉంటే ఇంకా నేనే రిపోర్టర్.....

### నన్ను ఎవరు ఆపేది.....నా ఇష్టం

అసలు ప్రెస్ రిపోర్టర్ ఎవరో కాదో అని ద్రుష్టి పెట్టని అధికారులు....

పోలీసులు మరియు అధికారుల బారి నుండి తప్పించుకోవడానికి ప్రెస్ అనే పదం వాహనాలపై మరియు సొంతగా ఐడెంటిటీ కార్డులు సృష్టించుకొని పొదిలి పట్టణంలో తిరుగుతున్న పలువురు వ్యక్తులు.....

అసలు ప్రెస్ రిపోర్టర్లపై ద్రుష్టి సారించని సంబందించిన అధికారులు.....

నిజమైన ప్రెస్ రిపోర్టర్లను గుర్తించి నకిలీ విలేకరులపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న పట్టణ ప్రజలతో పాటు పలువురు జర్నలిస్ట్ లు....

## సాంకేతికతను అందిపుచ్చుకునే హబ్‌గా

# అమరావతి






**అమరావతి, నవంబరు28** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 34వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. అమరావతి అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్లేందుకు కేంద్రప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని కోరారు. రాబోయే ఐదేళ్లు కేంద్రం రాష్ట్రానికి సహకరిస్తే నిలదొక్కుకోవటంతో పాటు దేశ ఆర్థిక ప్రగతికి వెన్నుముకగా నిలుస్తామని చెప్పుకొచ్చారు.

రాజధాని అమరావతిలో ఇవాళ(శుక్రవారం) ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు. మొత్తం 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూబీఐ, కెనరాబ్యాంక్, ఏపీ గ్రామీణ బ్యాంక్, ఐడీబీఐ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎల్ఐసీ, నాబార్డ్ బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, నారాయణ, పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఆయా బ్యాంకుల ఛైర్మన్లు, సీఎండీలు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

పోలవరం ప్రాజెక్టుకు సహకరించాలి..

అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. సముద్రంలో కలిసే మిగులు జలాలు వాడుకుని దేశానికి ఆర్థిక తోడ్పాటు ఇచ్చే పోలవరం అనుసంధాన ప్రాజెక్టుకు సహకరించాలని నిర్మలాసీతారామన్‌ను కోరారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని సూచించారు. పూర్వోదయ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని.. అందుకు తగిన సహాయం అందించాలని విన్నవించారు. రాజధాని రైతులకు క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు మరో రెండేళ్లు పొడిగించాలని నిర్మలాసీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు సీఎం చంద్రబాబు.

జగన్ హయాంలో ఐదేళ్ల విధ్వంసం..'ఏపీలో జగన్ హయాం

2లో

## అది నన్ను చాలా ఇంప్రెస్ చేసింది.. టచ్ చేసింది:




**అమరావతి, నవంబర్ 28:** ఆహార భద్రత కోసం ఆలోచిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు మౌలిక సదుపాయాలు కల్పించి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. రాజధానిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలకు కేంద్రమంత్రి నిర్మల, సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ... పండ్లు, కూరగాయల హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిద్దేందుకు బ్యాంకులు సహకరించా లన్నారు. ఆహార అనుబంధ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు తోడ్పాటు ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తు రాజధాని అమరావతి నిర్మాణాన్ని భుజాలపై మోస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును చూసి అంతా గర్వపడాలని కేంద్రమంత్రి తెలిపారు. అనుకున్నట్లే అమరావతి అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. భూ త్యాగాలు చేసిన రైతులకు ఎలాంటి బ్యాంకింగ్ ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. బ్యాంకు రీజనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయటం కాదని.. రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని సూచించారు. బ్యాంకుల ఏర్పాటు ద్వారా ఎన్నో సమస్యలు వేగంగా పరిష్కారం అయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా బ్యాంకర్లు కృషి చేయాలని వెల్లడించారు. ఆస్ట్రోఫిజిక్స్ వంటి కోర్ స్కిన్స్ కాన్సెప్ట్‌ను అందిపుచ్చుకునే రాజధానిగా అమరావతి అవతరిస్తోందన్నారు. ఐఐఏతో చేసుకున్న ఒప్పందం ఈ ప్రాంత ప్రజల సైన్స్ పరిజ్ఞానానికి అద్దం పడుతుందని చెప్పుకొచ్చారు. కుటుంబంలో 3, 4 తరాలు ఒకప్పుడు బెనారస్ వెళ్లి సైన్స్ చదవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ప్యూర్ సైన్స్ విషయంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్‌తో ఎంఓయూ కుదర్చుకోవడం.. తనను చాలా ఇంప్రెస్ చేసిందని.. టచ్ చేసిందన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ఎంత వేగంగా సాయం చేయాలో చేయండని ప్రధాని చెప్పారని కేంద్రమంత్రి తెలిపారు. ఆచార్య నాగార్జునుడి రసాయన శాస్త్ర పరిజ్ఞానం గురించి డిబేట్లో మాట్లాడుతున్నారంటే ఈ ప్రాంత గొప్పతనం అర్థమవుతోందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## అమరావతి అభివృద్ధికి

# కేంద్రం కీలక మద్దతు



**అమరావతి, నవంబర్ 28:** ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం మరియు నూతన రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో అమూల్యమైన మద్దతును అందిస్తున్నదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుక్రవారం తెలిపారు.అమరావతిలోని 15 జాతీయ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత ఉప ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ

2లో

## దూసుకొస్తున్న దిత్వా తుఫాను..



**అమరావతి, నవంబర్ 28:** శ్రీలంకలో మొదలైన దిత్వా తుఫాను ఏపీని తాకే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తిరుపతి, చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అధికారులను హోంమంత్రి వంగలపూడి అనిత అప్రమత్తం చేశారు. మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో

2లో

## నిర్మలా సీతారామన్‌ను చూసి ఎంతో నేర్చుకోవాలి: మంత్రి లోకేష్

**అమరావతి, నవంబర్ 28:** అమరావతిని ఆపడానికి అది ఎవరి ఇంట్లోనో లైట్ స్విచ్ కాదని.. పవర్ ఫుల్ ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన రాజధాని అని మంత్రి లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రాజధానిలో బ్యాంకులు, భీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం, పాలకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేవతల రాజధాని అమరావతిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయని విమర్శించారు. మూడు రాజధానులని మూడు ముక్కలాట ఆడి ఈ ప్రాంతాన్ని నాశనం చేయాలని చూశారని ఆగ్రహం

2లో



## సాంకేతికతను అందిపుచ్చుకునే హబ్‌గా అమరావతి: సీఎం చంద్రబాబు

లో ఐదేళ్లు విధ్వంసం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చి రాజధాని పనులను పున:ప్రారంభించారు. కేంద్ర సహకారంతోనే అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2028 మార్చి నాటికి పూర్తిచేసేలా పనులు జరుగుతున్నాయి. పనుల వేగవంతానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్యకారణం. మాకంటే వేగంగా అమరావతికి రూ.15వేల కోట్ల నిధులు ఇచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థను నిర్మల గాడిన పెడుతూ వస్తున్నారు. ఇక్కడున్న ఫైనాన్షియల్ సిటీ దేశంలో ఎక్కడా లేదు. వినూత్నమైన నగరాన్ని నిర్మిస్తున్నాం. రూ.1,334 కోట్లతో 15 బ్యాంకులు, బీమా సంస్థలకు శంకుస్థాపనలు జరిగాయి. బ్యాంక్ కార్యాలయాలన్నీ ఒకేచోట ఉండటంతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. 6,576 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎన్నో ఇబ్బందులు.. 'వచ్చే ఏడాది మూడో లార్జెస్ట్ ఎకానమీగా దేశం మారబోతుంది. రాష్ట్ర విభజనతో పదేళ్లపాటు ఎన్నో ఇబ్బందులు పడ్డాం. అమరావతి పనులు ఊపందుకున్న సమయంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాలేదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏపీలో విధ్వంసం జరిగింది. వెంటిలేటర్‌పై ఉన్న ఏపీని నిర్మలా సీతారామన్ బయటకు తీసుకొచ్చారు. ఏపీ ఆర్థిక స్థితి ఇంకా ఎంతో కోలుకోవాల్సి ఉంది. అమరావతిని నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. దేశం గర్వపడేలా అమరావతి రూపుదిద్దుకుంటుంది. సాంకేతికతను అందిపుచ్చుకునే హబ్‌గా అమరావతి తయారవుతుంది. 7 జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానం అవుతాయి. 2028 నాటికి అమరావతిలో అన్ని నిర్మాణాలు పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందిస్తాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అమరావతి అభివృద్ధికి కేంద్రం కీలక మద్దతు

కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి పి. చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ, పి. కేశవ్, కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు మరియు సీనియర్ అధికారులు హాజరయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడిబిఐ, ఎల్ఐసీ వంటి ప్రధాన ఆర్థిక సంస్థలను అమరావతిలో ఒకేసారి స్థాపించడం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్వావలంబనలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు."అభివృద్ధి చెందిన బ్యాంకింగ్ వీధి అమరావతిని ఆర్థిక కేంద్రంగా మార్చుతుంది. ప్రధాన బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు ఒకే జోన్‌లో పనిచేస్తే, వ్యాపార లావాదేవీలు వేగవంతమవుతాయి. పెట్టుబడిదారుల విశ్వాసం పెరుగుతుంది, అది అమరావతిని నిజమైన ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దుతుంది," అని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.ఈ సంస్థల నిర్మాణం సుమారు రూ.1,328 కోట్ల పెట్టుబడులను ఆకర్షించనుంది, దాదాపు 6,500 మందికి ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం 34,915 ఎకరాల భూమిని త్యాగం చేసిన రైతుల కృషిని ప్రశంసిస్తూ, "రైతులు ఉంచిన విశ్వాసమే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు నిజమైన పునాది" అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా గారు






**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక( ప్రజా దర్బార్) కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన శాసనసభ్యులు కన్నా గారు ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు ... ఈ సందర్భంగా ప్రజలు. నా దృష్టికి కొన్ని సమస్యలు. గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందరి సమస్యలు పరిష్కరిస్తామని, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు

## దూసుకొస్తున్న దిత్వా తుఫాను.. హోంమంత్రి కీలక ఆదేశాలు

ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శిథిలావస్థ స్థితిలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని హోంమంత్రి అన్నారు. ఎక్కడా పాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. కోస్తా తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని సూచనలు చేశారు. ఈ క్రమంలో ప్రమాదకరమైన హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల్లో, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి సూచించారు. రైతాంగం వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.

కాగా.. నైరుతీ బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతానికి ఇది శ్రీలంకకు 80 కిలోమీటర్ల దూరంలో, పుద్దుచ్చేరికి 480 కిలోమీటర్లు, చెన్నైకి 580 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన ఆరుగంటల్లో 8 కిలోమీటర్ల వేగంతో తుఫాను కదులుతోంది. ఎల్లుండి (ఈనెల 30) నైరుతీ బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, పుద్దుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాలకు చేరుకునే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీని ప్రభావంతో కోస్తా, రాయలసీమలో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెల్లకూడదని, రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. రేపు మధ్యాహ్నం నుంచి దిత్వా తుఫాను ప్రభావం కోస్తా జిల్లాల్లో, రాయలసీమలో ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

## నిర్మలా సీతారామన్‌ను చూసి ఎంతో నేర్చుకోవాలి: మంత్రి లోకేష్

వ్యక్తం చేశారు. ఒక్క వ్యక్తి కోసం రూ.450 కోట్లు ఖర్చు పెట్టి ప్యాలెస్ కట్టుకున్నారని అన్నారు. అయినా కూడా అక్కడి రైతులు ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అనే నినాదంతో పోరాడారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా జై అమరావతి నినాదంతో ముందుకు వెళ్లామని మంత్రి గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పనులు పునఃప్రారంభించి జెట్ స్పీడ్‌లో నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సింప్లిసిటీకి హ్యాట్సాఫ్ అని అన్నారు. మంగళగిరి చేనేత వస్త్రాలు ధరించి ప్రమోట్ చేసినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలియజేశారు. స్త్రీ శక్తికి ప్రతిరూపం నిర్మలా సీతారామన్ అని అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్నది నిర్మలాను చూసి ఎంతో నేర్చుకోవాలని తెలిపారు. ఏపీ ఏ సాయం కోరినా ఆర్థిక మంత్రి సహకారం అందిస్తున్నారన్నారు. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వటంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కూడా ఆదుకున్నారన్నారు.

భారత్‌లో అతిపెద్ద డేటా సెంటర్ గూగుల్ విశాఖకు వస్తోందని.. దీనికి నిర్మలా సీతారామన్ అండగా నిలిచారని తెలిపారు. 15 బ్యాంకులు, బీమా కంపెనీలు రూ.1334 కోట్లతో తమ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయని అన్నారు. అన్ని బ్యాంక్ సర్వీసులు ఒకే చోట ఉండేలా బ్యాంకు స్ట్రీట్ ఏర్పాటవుతోందన్నారు. రాజధానిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని బ్యాంక్ స్ట్రీట్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా లావాదేవీలకు ఈ కార్యాలయాలు పనిచేస్తాయని వెల్లడించారు. అమరావతి రైతుల ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు త్రిసభ్య కమిటీ కృషి చేస్తోందన్నారు. గత 5 ఏళ్ల విధ్వంసం దృష్టిలో పెట్టుకుని రైతులు ఐకమత్యంగా అమరావతి అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి లోకేష్ కోరారు. కేంద్రం నుంచి వస్తున్న ఆర్థిక సాయం కాగితాలకే పరిమితం కాకుండా జరుగుతున్న ప్రతీ అభివృద్ధి ప్రజల కళ్ళకు కట్టేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసే బ్యాంక్ స్ట్రీట్.. ఆర్థిక కార్యకలాపాలను మరింత పెంచుతుందని తెలిపారు. ఆర్థిక కేంద్రంతో పాటు విద్య, పరిశోధన కేంద్రంగా అమరావతి ఎదుగుతుందని చెప్పుకొచ్చారు. రాష్ట్రాభివృద్ధికి వేసే ప్రతీ అడుగులో కేంద్ర తోడ్పాటు ఉంటోందన్నారు. బలమైన నాయకత్వం, అనుభవంతో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. రాష్ట్రం కోసం నిలబడ్డ అమరావతి రైతుల కోసం తాము నిలబడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## రైతన్న.. మీకోసం కార్యక్రమంలో ఏవో వెంకటకృష్ణ!



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మండలం మణికేశ్వరం గ్రామంలో శుక్రవారం రైతన్న.. మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటకృష్ణ పాల్గొని నేరుగా రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి పంచ సూత్రాల కరపత్రికను రైతులకు అందజేశారు. వ్యవసాయంలో నూతన పద్ధతులు, సేంద్రీయ వ్యవసాయం తదితర వివరాల గురించి ఆయన రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా, అంజయ్య, వ్యవసాయ సహాయకులు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీడిపప్పు పరిశ్రమను ఆదుకోవాలని ముఖ్యమంత్రి వినతి!



**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ఆంధ్రప్రదేశ్ జీడిపప్పుపరిశ్రమ అసోసియేషన్ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు సభ్యులతో కలిసి అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిశారు. అగ్రికల్చర్ మార్కెట్ విషయంలో జీడిపప్పు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. పరిశ్రమ యజమానులను ఆదుకోవాలని కోరారు. సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడువారికి హామీ ఇచ్చారు. జీడిపప్పు పరిశ్రమను ఆదుకుంటారని భరోసా ఇచ్చారు. అనంతరం దత్తక్షేత్రం నూతన సంవత్సరం క్యాలెండర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫణి, రాఘవులు, వెంకటరమణ, సుబ్బారాయుడు, మల్ల కన్నన్, మారుతి, పార్ధు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రంగా చీరాల: ఎమ్మెల్యే కొండయ్య



**చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** వాడరేవు నుంచి పొట్టి సుబ్బయ్యపాలెం వరకు ఇటీవల తుఫాన్ ప్రభావంతో రహదారులు, బ్రిడ్జిలు ధ్వంసమైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి 40 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. మరమ్మత్తులను నాణ్యతతో వెంటనే పూర్తి చేయాలని ఆయన గుత్తేదారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ తీర ప్రాంతాలలో శాశ్వత రహదారులు, బ్రిడ్జిల కోసం 8 కోట్ల తో అంచనాలు వేసే నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని అన్నారు. బీచ్ లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కొండయ్య చెప్పారు.

## సామాజిక ఉద్యమాల పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే... గార్లపాటి దాసు.



**క్రోసూరు...** సామాజిక ఉద్యమాల పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానర్బల్ చైర్మన్ " ప్రజా సేవ రత్న "గార్లపాటి దాసు అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి సందర్భంగా క్రోసూరులో ఆయన చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం గార్లపాటి దాసు మాట్లాడుతూ సమాజంలోని కులపర్మైన యువక్షను. అన్యాయాలను రూపుమాపడానికి. మహిళల విద్య కోసం వారి హక్కుల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహా మనిషి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు తీపి రెడ్డి అప్పిరెడ్డి నల్గొండ వెంకయ్య మొదలగువారు పాల్గొన్నారు.

# ఆరోవ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** ఆరవ రోజు ప్రజల వద్దకు ఎమ్మెల్యే ప్రవీణ్ వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా బెల్లంకొండ మండలం వన్నాయపాలెంలో ప్రజా దర్బార్ ను నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .

ప్రజల సమస్యలను స్వయంగా విని వారిని తక్షణమే పరిష్కరించేలా అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే. రెవెన్యూ,పెన్షన్లు,ఇంటి స్థలాల సమస్యల పై వచ్చిన అర్జీలను తీసుకుని సంబంధిత శాఖల అధికారులకు పంపి సమస్యలను పరిష్కరించేలా పని చేయాలన్న ఎమ్మెల్యే.ప్రతి ఒక్కరి సమస్యను చిత్తశుద్ధితో పని చేసేలా కృషి చేయాలన్న ఎమ్మెల్యే. రైతులను ఇబ్బంది పెట్టకుండా వినయంతో వారికి సమాధానం చెప్పాలన్న ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి, పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ ప్రధాన కార్యదర్శి గుంజ గంగారావు, కూటమి కార్యకర్తలు నాయకులు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు



**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి రూరల్ మండలం అబ్బురూ గ్రామం నందు గద్దె వారి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హొదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భారతదేశ రాజకీయాల్లో లోక్ జనశక్తి పార్టీ ప్రభంజనం

## పార్టీ ఆవిర్భావించి 25 ఏళ్లు దేశ వ్యాప్తంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

## ఆరుగురు ప్రధాన మంత్రుల క్యాబినెట్ లో కేంద్ర మంత్రి గా పనిచేసిన రామ్ విలాస్ పాశ్వన్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** బహుజనుల రాజ్యాధికారం కోసం పద్మభూషణ్ రామ్ విలాస్ పాశ్వన్ ఏర్పాటు చేసిన లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) రెండున్నార దశాబ్దాలుగా భారతదేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకుంటూ ప్రభంజనం సృటిస్తోందని పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జరిగిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. బీహార్ లో 5 ఎంపీ లు, 19 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు నాగాలాండ్ రాష్ట్రంలో ఇద్దరు, ఝూర?ండ్ ఒక ఎమ్మెల్యే ఉండటంతో పాటు కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు పార్టీ మరింతా బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. రామ్ విలాస్ పాశ్వన్ ఎనిమిది సార్లు లోక్ సభకు ఒకసారి రాజ్యసభ కు ఎంపికై విపి సింగ్, దేవెగౌడ, ఐకె గుజ్రరాల్, వాజ్ పాయ్, మన్మోహన్ సింగ్, మోదీ ఇలా ఆరుగురు ప్రధాన మంత్రుల వద్ద పలు శాఖలకు మంత్రిగా పనిచేసి ఆ శాఖలకే వన్నె తేవటంతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్రవర్ణాల్లో పేదలు సామాజిక, రాజకీయ, ఆర్థికాభివృద్ధి కి ఆయన ఎంతగానో పాటుపడ్డాడని తెలిపారు. పాశ్వన్ ఆశయాల సాధన కోసంఆయన కుమారుడు, ప్రస్తుత కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వన్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ పాటు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పార్టీ మీది.. మనది.. మన అందరిదనీ రాష్ట్రం, దేశంలో పార్టీ ని ఆదరించి అండగా నిలవాలి అయన పిలుపునిచ్చారు. తొలుత కోసి పలువురికి పంపిణీచేసి అనంతరం పలువురు మహిళల కు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, కారుమంచి గంగరాజు, షేక్ ఖాసీం పీరా, జి.పవన్ కుమార్,సుభాని, కొరబండి రాబర్ట్ రతదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి నాడు ఘన నివాళి..



**పల్నాడు జిల్లా,మాచర్ల,నవంబర్ 28(క్రైం కౌంటర్ డెస్క్):** బడుగు బలహీన వర్గా ప్రజల హక్కుల కోసం పోరాడిన సమరయోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళి అర్పించారు. శుక్రవారం నాడు మాచర్ల డివిజన్ ఆఫీస్ వద్ద విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం, మాచర్ల డివిజన్ సంఘం వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాచర్ల డివిజన్ రథసారథి నూతలపాటి సింగయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మాచర్ల, మరియు జి. చంద్రశేఖర్. అసిస్టెంట్ ఎకౌంట్స్ ఆఫీసర్, మాచర్ల, మరియు రామారావు జెఏఓ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్,మరియు దాసుబాబు, క్యాష్ సెక్షన్, మరియు సి హెచ్ కోటేశ్వరరావు,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్ సెక్షన్ డివిజన్ ఆఫీస్, జలగం శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్, ఈఆర్ ఓ , మాచర్ల, బి కొండలరావు, ఎల్ ఎం . మాచర్ల, మరియు విద్యుత్ బిసి ఉద్యోగ సంక్షేమ సంఘం, మాచర్ల డివిజన్ అధ్యక్షులు మాదం శ్రీనివాసరావు, మరియు డిస్కమ్ బాడీ నాయకులు కొమ్మనబోయిన శ్రీనివాసరావు గారు, మరియు మాచర్ల డివిజన్ ఆఫీస్ స్టాఫ్ ( సోదర సోదరి మణులు ), మరియు ఈ ఆర్ ఓ , ఒ ఎస్ డి సెక్షన్ల సోదరసోదరిమనులు),అందరూ వచ్చి మహాత్మా జ్యోతి రావ్ పూలే వర్ధంతి కార్యక్రమం జయప్రదం చేసినందుకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు మాదం శ్రీనివాసరావు. విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ( %=వస్త్రస చీశీ% : 1681/2006 ).మాచర్ల డివిజన్.

# వ్యవస్థలు నాడు జాతీయం-నేడు ప్రైవేటు పరం!




**ఒంగోలు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సమస్తాగత నిర్మాణంపై పత్రిక సమావేశం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐసీసీ ముఖ్య కార్యదర్శి ప్రకాశం జిల్లా పరిశీలకులు నదీమ్ జావేద్ పాల్గొని మాట్లాడారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దేశ ప్రజా ప్రయోజనాల కోసం దేశ అభివృద్ధి లక్ష్యంగా, పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పరిపాలన చేసి,నేటికీ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఐటీ సెక్టర్, బ్యాంకులు జాతీయం, రైతులకు,కూలీలకు, మహిళలకు,వృద్ధులకు, విద్యార్థులకు,అభయ హస్తం భరోసాతో నిలిచిన కాంగ్రెస్ పార్టీపై దొంగ వాట్లతో గద్దెనెక్కిన నరేంద్ర మోడీ పరిపాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరలో ఉందని నదీమ్ జావెద్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీలో ప్రధాన మంత్రులు,ముఖ్యమంత్రులు ఎంతోమంది పరిపాలన చేసిన సంక్షేమం అందించే ఒకే నినాదంతో పరిపాలన సాగించారని,కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రతి వ్యవస్థను జాతీయం చేసి ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేస్తే, నేడు బిజెపి ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసి, ప్రతి వ్యవస్థను ప్రైవేట్ పరం చేస్తూ,కార్పొరేట్ శక్తులతో చేయి కలిపి, పేద ప్రజలను ఆర్థిక%శీ%గా అణగతొక్కుతున్న మోడీకి నదీమ్ జావెద్, గణేష్ యాదవ్ లు మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక ప్యాకేజీ విషయంపై నోరు మెదపకుండా అధికార పక్షం,ప్రతిపక్షం బిజెపికి తొత్తులుగా ఉంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని,బిజెపి కూటమి ప్రభుత్వాలు చేస్తున్న, అరాచకాలను ఎండ గడతామని హెచ్చరించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగ%శీ% సాక్షిగా ప్రజలకు సుపరిపాలన అందించేది కాంగ్రెస్ పార్టీ అని ప్రజలు నమ్ముతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జి బి ఆర్ గౌస్ దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ కేకేసి రాష్ట్ర చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి నియోజకవర్గ , నియోజకవర్గ ఇన్చార్జి కైపు. వెంకట కృష్ణారెడ్డి,జిల్లా ఎస్ సి చైర్మన్ మన్నం. ప్రసన్న రాజు, కే కే సి జనరల్ సెక్రటరీ సుదీర్ వర్మ, , రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ గోరంట్ల కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రవూఫ్. కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# “ ప్రజల వద్దకు ప్రవీణ్ :100 రోజులు - 100 గ్రామాలు “

## కార్యక్రమంలో భాగంగా



**(బెల్లంకొండ )(క్రైమ్ కౌంటర్)** (నాయక్ )మండలం వన్నాయపాలెంలో ప్రజా దర్బార్ ను నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

ప్రజల సమస్యలను స్వయంగా విని వాటిని తక్షణమే పరిష్కరించేలా అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే.

రెవెన్యూ,పెన్షన్లు,ఇంటి స్థలాల సమస్యల పై వచ్చిన అర్జీలను తీసుకుని సంబంధిత శాఖల అధికారులకు పంపి సమస్యలను పరిష్కరించేలా పని చేయాలన్న ఎమ్మెల్యే. ప్రతి ఒక్కరి సమస్యను చిత్తశుద్ధితో పరిష్కరించేలా కృషి చేయాలన్న ఎమ్మెల్యే. రైతులను ఇబ్బంది పెట్టకుండా వినయంతో వారికి సమాధానం చెప్పాలన్న ఎమ్మెల్యే.

# రాజధాని పరిపరిధి పెంపు: మంత్రి నారాయణ సంచలన ప్రకటన

ఏపీ రాజధాని అమరావతిని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 70,000 ఎకరాల్లో రాజధాని నిర్మాణానికి సిద్ధమవుతుందని అధికారులు తెలిపారు.ఇందులో భాగంగా, అవసరమైన భూమిని రైతుల నుండి సేకరించే చర్యలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. రైతుల అభిప్రాయాన్ని సేకరించటం కూడా పూర్తయింది. అమరావతి పరిధిలోని 29 గ్రామాల భూమి మాత్రమే కాక, కొన్ని ప్రభుత్వ భూములను కూడా రాజధాని భూసేకరణలో చేర్చనున్నారు అని మంత్రి నారాయణ స్వయంగా తెలిపారు.ఏపీ కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి నారాయణ, రాజధానిని విస్తరించేందుకు సీఎం నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. దీనికి రెండొంతభాగ భూసేకరణ చేపడతామని, రైల్వే స్టేషన్, స్పోర్ట్స్, స్మార్ట్ సిటీలతో పాటు ఎయిర్ పోర్ట్, ఇన్నర్ రింగ్ రోడ్ కోసం సుమారు 16,666 ఎకరాల భూమిని రైతుల నుండి సేకరిస్తామని స్పష్టం చేశారు.అమరావతిలో ఒలింపిక్ స్థాయి క్రీడానగరంను నిర్మించడం కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమని, అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ సిటీని ఏర్పాటుచేయాలని మంత్రి నారాయణ పేర్కొన్నారు. అవసరమైతే కొంత ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములను కూడా ఈ విస్తరణలో ఉపయోగిస్తామని తెలిపారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతీరావు పూలే 135 వర్ధంతి






**క్రైమ్ కౌంటర్ న్యూస్ మాచర్ల** పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన కులాల హక్కుల కోసం,వారి అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు,పేద వర్గాలు,మహిళలు చదువుకోవడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని దళిత బహుజ సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు.శుక్రవారం పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని
కుక్కమూడి ప్రసాద్ అధ్యక్షతన
మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సమానత్వం కోసం సమాజంలోని అంటరానితనాన్ని,కులవివక్షను నిర్మూలించడం కోసం ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు, అన్యాయాలు దూకుడు విధానాలపై ఉద్యమించిన ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన పూణేలో మహిళల చదువు కోసం 1948లో మొట్టమొదటి పాఠశాల స్థాపించారు అన్నారు.శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలేను యువత స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.రజక వృత్తిదారుల సంఘం మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం జరుపుకోవడం గర్వంగా ఉందని ఈరోజు మహిళలు విద్యానభ్యసించుచున్నారంటే మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల పుణ్యమయాని అన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు,మహిళా నాయకురాలు కడియం శారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శత్రువు లే లేని అజాత శత్రువు పురుషోత్తమ రెడ్డి.



**బిక్కవోలు నవంబర్ 28** బిక్కవోలు మండలం బలభద్రపురంకు చెందిన సబ్బెళ్ల వీర వెంకట కృష్ణ పురుషోత్తమరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు అయన అభిమానులు, మిత్రులు శుభాకాంక్షలు తో ముంచెత్తారు.
తరాలు తినే ఆస్థి ఉన్నా పిల్లికి బిక్షం వేయడానికి కూడా ఆలోచించే వ్యక్తులు ఉన్న నేటి సమాజం లో పురుషోత్తమ రెడ్డి అందించే సేవలు మరువలేనివి.బలభద్రపురం లో హై స్కూల్ నిర్మాణం లో ఎవరూ ముందుకు రాని రోజుల్లో తాను ముందుకి వచ్చి ఆర్థికంగా సాయంగా నిలబడి తన తండ్రి పేరుతో స్కూల్ అభివృద్ధి కి ఆనాటి నుండి ఈ నాటికీ నిలబడి గ్రామ విద్యార్థిని విద్యార్థులు ఇతర గ్రామాలకు వెళ్లే పరిస్థితి తప్పించారు. గ్రామంలో ప్రతీ ఇంట్లో తన తండ్రి బుల్లియ్య రెడ్డి పేరు చిర స్థాయిగా ఉండేలా చేశారు. అటు తండ్రి పై గౌరవం, ఇటు విద్యా వ్యాప్తి కి కృషి చేశారు. దేశం అంతా సాయి బాబా మహిమ మారుమోగుతున్న సమయం లో బాబా దర్శనం కోసం ఎక్కడికో వెళ్లాలంటే అందరికీ సాధ్యం కాని ఆ రోజులలో బలభద్రపురం గ్రామంలో స్వర్గీయ నల్లమిల్లి మూలా రెడ్డి ఎమ్మెల్యే చేతులు మీదుగా సాయి మందిర నిర్మాణం చేపట్టి, పూర్తి చేసి, ఆధ్యాత్మిక గ్రామాలలో ఒకటిగా బలభద్రపురం ను నిలబెట్టి గ్రామ ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు.
ఎక్కడ ఏ సేవా కార్యక్రమం జరిగినా అందులో పురుషోత్తమ రెడ్డి సాయం ఉండవలసిందే. అది రాజకీయాలకు సంబంధం లేని సేవ.
ఎక్కడ అన్నదానం జరిగినా అందులో పురుషోత్తమ రెడ్డి సాయం ఉండే ఉంటుంది. ఈ రోజు ఎందరో అభిమానులు అయన కు వెల్లువలా శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చారాంటే అది అయన వెనుక ఉన్న డబ్బు, హోదా చూసి కాదు, అయన చేసే సేవా కార్యక్రమం లను చూసే అనడం లో సందేహం లేదు.
ఈ రోజు అయన పుట్టినరోజు సందర్భంగా బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం చేసి వారి ఆకలి తీర్చారు. ఆకలి తీరిన వృద్ధులు అన్నదాత సుఖీభవ అని ఆయనను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.. సేవాకార్యక్రమం లలో కాని, ఏ ఇతర కార్యక్రమం లలో కాని రాజకీయ పాత్ర ఉండదు, పేద ధనిక బేధం ఉండదు, అందుకే అయన అజాత శత్రువు.

## కె అర్ కె ట్రస్ట్ ఆధ్వర్యంలో పురుషోత్తమ రెడ్డి బర్త్ డే వేడుక.



**బిక్కవోలు క్రైం కౌంటర్ నవంబర్ 28.** బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం ప్రముఖ పారిశ్రామిక వేత్త సబ్బెళ్ల పురుషోత్తమ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బలభద్రపురం కె అర్ కె ట్రస్ట్ లో నిరుపేద వృద్ధులుకు అన్నదానం అనంతరం పురుషోత్తమ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు పురుషోత్తమ రెడ్డి ని కలసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించి కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనపర్తి నియోజకవర్గ బీసీ నాయకులు యెల్ల బుచ్చిలింగం, కర్రి సుధాకర రెడ్డి, మేడపాటి సత్యనారాయణ రెడ్డి అలియాస్ సత్యం, ప్రముఖ పాత్రికేయులు మల్లిడి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి అలియాస్ బాబి, అనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గుండపు ఏసు, ప్రముఖ దైవ సేవకులు పాస్టర్ కనికెళ్ళ జయబాబు, యామన సూరిబాబు, పాంద్రింకి వెంకన్న అలియాస్ చిన్న, కె అర్ కె యూత్ నరాల సతీష్, ధనకొండ సువర్ణ రాజు, పాంద్రింకి ప్రసాద్, హరిజన నాయకులు బోడా చిన్నరావు కె అర్ కె ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి ఈ సందర్భంగా పాల్గొన్నారు.తనకు శుభాకాంక్షలు తెలిపిన అందరికి పురుషోత్తమ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నీళ్లొస్తున్నాయ్..!

కోట, నవంబరు 28 'గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని ఎన్నికల ముందు నుంచీ ప్రజలకు మాటిచ్చా. దీనికోసం పోరాడుతూనే ఉన్నా. ప్రజల కోరిక నెరవేరకపోవడం, ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేనందుకు కన్నీళ్లొస్తున్నాయ్. రాజకీయాలు శాశ్వతం కాదు. అవసరమైతే వదులుకునే పరిస్థితిలో ఉన్నా. టీడీపీ అధినాయకత్వాన్ని ఒప్పిస్తా. ప్రజలకు ఇచ్చినమాట నిలబెట్టుకునే వరకు పోరాడుతూనే ఉంటా'నంటూ గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్కుమార్ ఆవేదన చెందారు. కోట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజాదర్బార్లో ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. 'గూడూరును నెల్లూరుజిల్లాలో కలపాలని రెండు పర్యాయాలు అసెంబ్లీలో ప్రస్తావించా. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కూడా ఎన్నికలకు ముందు ఈ హామీ ఇచ్చారు. ఈ విషయంలో పరిస్థితులన్నీ అనుకూలంగా వచ్చి గూడూరు నియోజకవర్గ ప్రజలు సంబరాలు చేసుకునే సమయంలో ఏం జరిగిందో కానీ, చివరిక్షణంలో ఆగింది. కన్నీళ్లు ఆపుకోలేని పరిస్థితిలో ఉన్నా. గూడూరు నియోజకవర్గ ప్రజలకు జరిగిన అన్యాయంపై 20 మంది మంత్రులకు ఫ్యాక్స్ ద్వారా వివరించా. అందరూ సానుకూలంగా స్పందించారు. ఇక్కడి వాస్తవ పరిస్థితులను సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్, మంత్రి నారా లోకేశ్కు స్వయంగా వివరిస్తా. గూడూరును నెల్లూరులో కలిపేందుకు కృషిచేస్తా. దీనిని రాజకీయం చేయొద్దు. గూడూరును తిరుపతిలో కలిపిన పాపం ఏవరిదో ప్రజలకు తెలుసు. నాకు రాజకీయ భవిష్యత్తు ఉన్నా.. లేకున్నా గూడూరు కోసం పోరాడుతూనే ఉంటా' అని ఎమ్మెల్యే చెప్పారు.

## వరదయ్యపాలెం మండల ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి...

### కూరపాటి శంకర్ రెడ్డి..

### వరదయ్యపాలెం ప్రజాధర్బార్ కి విశేష స్పందన...




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:::వరదయ్యపాలెం**ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఆదేశాల ప్రకారం సత్యవేడు నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా దర్బార్ ఈ రోజు వరదయ్యపాలెంలో ని కె బి జి ప్యాలెస్ లో టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ప్రజా దర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలను తీసుకుని సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకొని సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. వరదయ్యపాలెంలో జరిగిన ప్రజా దర్బార్ లో సుమారు 200 వరకు అర్జీలు అందాయి. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ, రెవిన్యూ, హౌసింగ్ అసలు పై అర్జీలు సమర్పించారు.
మండలంలోని ప్రధాన సమస్యలను పరిష్కారం చేస్తా... కె ఎస్ ఆర్..
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆదేశాల ప్రకారం వరదయ్యపాలెం లో నిర్వహించిన ప్రజాధర్బార్ లో ప్రజల అర్జీల రూపంలో తెలిపిన సమస్యలను పరిష్కారం చేస్తానని అదేవిధంగా మండలంలో ప్రధానంగా వర్షాకాలంలో భారీ వర్షాల వల్ల రోడ్లు గుంతల మాయంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అదేవిదంగా వరదయ్యపాలెం టౌన్ లో డ్రైనేజీ లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని త్వరలో సమస్యలు పరిష్కారం చేస్తానని టీడీపీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల కొత్త జాబ్ కార్డు.. 48 గంటల్లోనే

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి ఉపాధి కల్పించేందుకు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలసలను నివారించి, వారికి ఊరిలోనే పని కల్పించేందుకు ఉద్దేశించిన పథకం. ఉపాధి హామీ పథకం ద్వారా దేశవ్యాప్తంగా లక్షల కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయి. అయితే జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి తాజాగా కీలక అప్ డేట్ వచ్చింది. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే ఉపాధి హామీ కూలీలకు (శ్రామికులు) జాబ్ కార్డులు అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ జాబ్ కార్డుల ద్వారానే వారికి పని కల్పిస్తున్నారు. అయితే ఉపాధి హామీ జాబ్ కార్డుల జారీలో ప్రభుత్వం తాజాగా శుభవార్త వినిపించింది. ఉపాధి హామీ పథకం కూలీలకు 48 గంటల్లోనే కొత్త జాబ్ కార్డు అందించనున్నారు. ఈ మేరకు రెండు రోజుల్లోనే జాబ్ కార్డు అందించేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. మరోవైపు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు పొందాలంటే గతంలో నానా ఇబ్బందులు పడాల్సి వచ్చేది. జాబ్ కార్డుల కోసం గవర్నమెంట్ ఆఫీసుల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి ఉండేది. అలాగే కొత్త సభ్యుల వివరాలను జాబ్ కార్డులలో చేర్చాలన్నా ఇబ్బంది ఉండేది. ఈ నేపథ్యంలో ఈ సమస్యలకు చెక్ పెట్టేలా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఉపాధి హామీ కూలీలకు ఈకేవైసీ తీసుకువచ్చింది. ఈ కేవైసీ ద్వారా అనర్హులను గుర్తించి వారి జాబ్ కార్డులను ప్రభుత్వం రద్దు చేస్తోంది. అలాగే అర్హులైన వారికి కొత్త జాబ్ కార్డులను కేవలం రెండు రోజుల్లోనే.. అంటే 48 గంటల్లోనే ఉచితంగా అందించే ప్రక్రియను మొదలుపెట్టింది.
అర్హులైన ఉపాధి హామీ కూలీలు కొత్త జాబ్ కార్డు కోసం సిబ్బందికి దరఖాస్తులు అందించాల్సి ఉంటుంది. క్షేత్ర స్థాయిలోని ఫీల్డ్ అసిస్టెంట్ వంటి సిబ్బందికి తమ దరఖాస్తులను సమర్పిస్తే.. వారు ఎంపీడీవో లేదా మండల కార్యాలయానికి తీసుకెళ్తారు. అర్హులైన వారికి ఆ మరుసటి రోజే కొత్త బాజ్ కార్డు జిరాక్స్ అందించేలా చర్యలు చేపట్టారు. అలాగే జాబ్ కార్డులలో పేర్లు, అడ్రస్ వంటి మార్పులూ చేర్పులకు కూడా అనుమతి ఇస్తూ ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో ఉపాధి హామీ కూలీలకు ఇక సులభంగా జాబ్ కార్డు లభిస్తుందని అధికారులు చెప్తున్నారు.
మరోవైపు ఉపాధి హామీ పథకం అమల్లో ఏపీ జాతీయ స్థాయిలోనే మూడో స్థానంలో ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ నెల ముగిసేనాటికి పనిదినాల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో పుదుచ్చేరి , రెండో ప్లేసుల రాజస్థాన్ ఉండగా.. ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందని అధికారిక గణాంకాలు వెల్లడించాయి.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com